

మెయిన్‌లో...

**ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్సే**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# ఆఖరి 72 గంటలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** పెద్దపల్లి లోక్‌సభ ఎన్నికలలో భాగంగా పార్లమెంటు పరిధిలోని మంచిర్యాల జిల్లాలో ఈ నెల 13వ తేదీన జరుగనున్న పోలింగ్‌కు ముందు 72 గంటల సమయంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్‌తో కలిసి జిల్లా ఇంటిలిజెన్స్ కమిటి ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పోలింగ్ కార్యక్రమానికి ముందు 72 గంటల క్లిష్ట సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఎన్నికల ప్రభావిత అంవాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల శాసనసభ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ నిర్వహణ కొరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు మరింత అప్రమత్త,ంగా ఉండాలని, జిల్లాలో అంతరాష్ట్ర చెక్ పోస్టులు, అంతర్ జిల్లా చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల ప్రభావిత అంశాలు తరలింపును పూర్తిగా నియంత్రించాలని తెలిపారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి జిల్లాలోని వైన్ షాపులను మూసి ఉంచాలని, అబ్కారి, మధ్య నిషేదశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లకు నగదు పంపిణీపై సమాచారం అందిన వెంటనే జిఎస్‌టి అధికారులు సిబంధిత ప్రాంతానికి చేరుకుని వివరాలను పరిశీలించి సరైన ఆధారాలు లేనట్లయితే వెంటనే జప్తు చేసి ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక రక్షణ దళాలతో బందోబస్తు నిర్వహించాలని, ఈ నెల 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారి , మధ్య నిషేధ శాఖ అధికారి కె.జి.నందగోపాల్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, కమర్షియల్ టాక్స్ అధికారి శివప్రసాద్, కేంద్రీయ జి.ఎస్.టి.అధికారి శుంభంకర్ సర్కార్, ఆదాయ పన్ను శాఖ అధికారి సూర్య భగవాన్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ప్రధాన తపాలాకార్యాలయ పర్యవేక్షకులు సంజయ్‌కుమార్, నోడల్ అధికారి హనుమంతరెడ్డి, ఎన్నికల తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి



## అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సెక్టార్ ఆఫీసర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బాధ్యులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సిరిసిల్ల ఏఆర్ఓ పరిధిలోని సెక్టార్ ఆఫీసర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బాధ్యులకు ఈ నెల 12వ తేదీన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, ఈ నెల 13వ తేదీన రిసెప్షన్ సెంటర్ల వద్ద నిర్వర్తించాల్సిన బాధ్యతలపై గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడారు. అందరూ కలిసి టీమ్ వర్క్ చేసి ఎన్నికల విధులను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ఏఆర్‌ఓలో మొత్తం 30 సెక్టార్లు ఏర్పాటు చేశామని, రిజర్వ్ సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ మధ్యాహ్నంలోగా పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ఆయా సిబ్బంది తమకు కేటాయించిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని స్పష్టం చేశారు. 13వ తేదీన రిసెప్షన్ సెంటర్ల వద్ద తగిన ఏర్పాట్లు చేశామని వివరించారు. సెక్టార్ ఆఫీసర్స్ తమ పరిధిలోని పీఓలు ఇవ్వాల్సిన పత్రాలు అన్ని తీసుకొని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్ బాధ్యులు అన్ని పత్రాలు జాగ్రత్తగా చూసుకొని తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వంద శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి కావాలి




## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఏ ఒక్క ఉద్యోగి మిస్ కాకుండా చూడాలని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్‌లోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రెండు రోజులు గడువు పెంచిందని తెలిపారు. ఈ నెల 10 వరకు అవకాశం కల్పించిందని చెప్పారు. ఓటు వేయకుండా మిగిలిపోయిన ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న కరీంనగర్ జిల్లాకు చెందిన 5434 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు మొత్తం 6843 మంది ఉద్యోగులుండా 5434 మంది ఉద్యోగులు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఇంకా 1409 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదని, వారందరినీ మోటివేట్ చేసి సెంటర్‌కు రప్పించి ఓటు వేసేలా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. వంద శాతం ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది ఓటింగ్ సంధర్భంగా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శుక్రవారం సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య పరీక్షలు అందించడం అభినందనీయం

### డిప్యూటీ డిఎంహెచ్ఒ సీతారాం



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** సాయి స్వాస్థ్య ఉచిత ఆరోగ్య కేంద్రంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలు, ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని డిప్యూటీ డిఎం హెచ్ఒ డాక్టర్ సీతారాం అన్నారు. గురువారం కాగజ్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సాయి స్వాస్థ్య ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సీతారాం మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు తీసుకొనే జాగ్రత్తలు, ఆరోగ్య ఆహారం అలవాట్లు, మందులు వాడకం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనివ్వలని అన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రం ను పరిశీలించి పేషంట్స్‌కు అందిస్తున్న సౌకర్యాలు తెలిసికొని సంతోషం వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రం తరపు ఆయనను శాలువ తో సత్కరించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారికి రాగి జావ అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, మల్లేశం, లక్ష్మణ్, రంజిత్ గురు, శివ, కిషోర్,శ్రీ లత , పేషంట్స్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం



**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో హస్తం ప్రచార హోరు ముమ్మరంగా సాగుతోంది.గురువారం ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలతో పాటు అనంతరం గడపగడపకు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని గుర్తుచేశారు. ఆదిలాబాద్ చరిత్రలోనే మొదటి సారిగా మహిళకు టికెట్ కేటాయించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిఫ్ట్‌గా అందిద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్ పటేల్,రావుల గంగారెడ్డి,వాహజ్,అజీజ్,కిషన్ పతంగే,దిగంబర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణను గెలిపించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** భారత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు ముల్లల ప్రవీణ్ క్రైస్తవులకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్, రాష్ట్ర క్రైస్తవ సంఘాల జెఏసి కాంగ్రెస్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపుకోసం నియోజక వర్గ క్రైస్తవులు కృషి చేయాలని అన్నారు. దేశంలో బిజెపిని ఓడించి లౌకిక పార్టీ కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. పెద్దపల్లిలో గడ్డం వంశీకృష్ణకు క్రైస్తవులంతా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సొడమల్ల సన్నీ ఏడ్వర్డ్, జిల్లా అధ్యక్షులు బుద్దుల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మానస్ కుమార్, మాచర్ల అంజి, సిపిఐ పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎస్‌పి సురేష్ కుమార్



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేలా చూడాలని జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ నెల 13 న పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్‌పి కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్షలో పాల్గొని మాట్లాడారు. షాడో, క్రిటికల్, ఎల్‌డబ్ల్యూఇ ప్రభావిత ప్రాంతాలలో గల పోలింగ్ స్టేషన్‌లలో తీసుకుంటున్నటువంటి భద్రత చర్యలపై చర్చించారు. పోలింగ్ డే రోజు నుండి 72 గంటల పాటు పాటించవలసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎస్ఒపి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. యస్.హెచ్.ఒ. లు తమ ఏరియాలో గల క్రిటికల్, నార్మల్ పోలింగ్ స్టేషన్ లను ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. పోలింగ్ డే కు ముందు రోజు 48 గంటల పాటు తమ తమ ఏరియాలలో గల వైన్ షాప్స్, లేట్ నైట్ దాబాలు క్లోజ్ చేయించాలని, ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలని అన్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సమయంలో అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశం అడిషనల్ ఎస్‌పి ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ డిఎస్‌పి సదయ్య, కాగజ్నగర్ డిఎస్‌పి కరుణాకర్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల సిఐ లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణకు బిఎస్‌పి అధికారంలోకి రావాలి



**ప్రజాపక్షం / నస్పూర్ :** భారత రాజ్యాంగ పరిరక్షణకు కేంద్రంలో బిఎస్‌పి అధికారంలోకి రావాలని ఆ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి ఇరుకుల్లా రాజనర్సయ్య అన్నారు. గురువారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యాంగం మారుస్తాం అని బిజెపి నాయకులు అంటున్నారని, అలాంటి వారికి అధికారం అప్పగిస్తే మళ్లీ మనువాదం తీసుకొస్తారని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు రాష్ట్రంలోని ఆస్తులను సర్వనాశనం గావించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ రాజకీయా పార్టీ అని, ఎంఎల్ఏ వివేక్ కుటుంబం కొన్ని సంవత్సరాలు ఎంపి, ఎంఎల్ఏ లుగా అధికారంలో ఉంటూ స్థానికంగా ఒక్క పరిశ్రమను కూడా స్థాపించలేదని విమర్శించారు. ఇక్కడ గెలుపొందిన అనంతరం నాయకులు వేరే ప్రాంతాలకు తరలుతున్నారని ఆరోపించారు. వాళ్ల సొంత ఆస్తులను రక్షించుకోవడం తప్ప పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఏం లేదని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల అభివృద్ధికి, కార్మికుల శ్రేయస్సు కొరకు ఏనుగు గుర్తుకు ఓటు వేసి బిఎస్‌పిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, మల్లేష్, బాల కళ్యాణ్, రవికుమార్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గెల్లు రజిత మల్లేష్ యాదవులు అన్నారు. మంచిర్యాల జిల్లా శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కొరకు ఇంటింటా ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం గురువారం వారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించి దేశ ప్రజల అభివృద్ధి కొరకు తోడ్పడాలని కోరారు. గత ప్రభుత్వాల పాలనలో పేద, మధ్యతరగతి ప్రజల జీవన విధానంలో ఏ విధమైన అభివృద్ధి జరగలేదని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు పాటుపడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏదైనా సమస్య తలెత్తితే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలి

### జిల్లా ఎస్‌పి జానకీ షర్మిల



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా ఈవీయంల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ జానకి షర్మిల సమావేశం నిర్వహించారు.జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యంగా రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ విధుల పట్ల అధికారులకు,సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారుల చూటూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మన వంతు కృషి చేయాలని తెలియజేశారు.రౌడీ షీటర్లు సమస్యాత్మక వ్యక్తుల కదిలికలపై ప్రత్యేక నిఘా నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సూర్యనారాయణ, నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి, సీఐలు,ఎస్సైలతో పాటు రూట్ మొబైల్స్ ఇంచార్జ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## ఓటింగ్ శాతం పెంపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడంలో భాగంగా ఈ నెల 10న నిర్వహించే 5 కె రన్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆదిలాబాద్ పార్లమెంటు నియోజక వర్గ పరిధిలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజక వర్గాలలో ఈ నెల 13 నిర్వహించే ఎన్నికలలో పోలింగ్ నమోదు శాతం పెంచుట కొరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. సమీకృత కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్) నుండి ఉదయం 6 గంటలకు 5 కె రన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. పోలింగ్ నమోదు శాతాన్ని పెంచడంతో పాటుగా ఓటుపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

### మాజీ మంత్రి అమర్ సింగ్ తిలవత్



**ప్రజాపక్షం /సిర్పూర్ టి :** లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేష్‌ను అధిక మెజారిటితో గెలిపించాలని మాజీ మంత్రి అమర్ సింగ్ తిలవత్ అన్నారు. గురువారం సిర్పూర్ టి మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో అబద్దపు సర్వే రిపోర్టులు ప్రచారం చేస్తుందని, దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చేది బిజెపి అని, మోదీ హయాంలో దేశం అభివృద్ధి దిశలో ముందుకు సాగుతుందని తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేష్ నాలుగు సార్లు ఎంఎల్ఎగా చేసిన అనుభవం ఉన్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తి ని ఓటు వేసి చట్ట సభల్లోకి పంపితే ప్రజల గొంతుకగా నిలబడతారని తెలిపారు.

## నిరుపయోగంగా గాంధి పార్కు

### అకతాయిలకు అడ్డాగా మారిన వైనం



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన గాంధిపార్కు ప్రస్తుతం ఆదరణ లేక పోవడంతో నిరుపయోగంగా మారి ఆకతాయలకు అడ్డాగా మారింది. పట్టణ నడిబొడ్డున ఉన్న గాంధి పార్కులో మహాత్మాగాంధి, నెహ్రూ విగ్రహాలను ఏర్పాటు చేసి జయంతులు, వర్థంతులను ఘనంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటారు. గత నాలుగు నెలల నుండి ఈ పార్కును అటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది శుభ్రం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో కొంత మంది ఆకతాయిలకు అడ్డాగా మారింది. పార్కును ఎవరు పట్టించుకోక పోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతో పాటు పార్కు ప్రహరి ముందు ఉన్న ఇనుప కంచెను తొలిగించి లోపలికి వెళ్ళడం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు గాంధిపార్కు విషయంలో శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/కుంటాల :** బి.ఆర్.ఎస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి అన్నారు.మండలంలోని పెంచికల్ పాడ్,విట్టపూర్ గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశంలో పనులు చేస్తున్నకూలీల వద్దకు వెళ్ళి ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కు ను కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరత్,జాగృతి మండల కన్వీనర్ భోగ లక్ష్మణ్,సంతోష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**ప్రజాపక్షం /రామగిరి :** రామగిరిమండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నీలం తిరుపతి, గట్టు శంకర్, ఐతే బాపు కాంగ్రెస్ పార్టీలో కి మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదేలు ఆధ్వర్యంలో గురువారం మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకిఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి శ్రీనివాస్ మల్లె పెల్లి స్వామి, చింతల చంద్రయ్య తదితరులు ఉన్నారు.



**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయవనా రావు ఆధ్వర్యంలో, స్టేట్ ప్రెసిడెంట్ పద్మశాలి సంఘం కామార్తపు మురళి ఆధ్వర్యంలో వలస నీలయ్య పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు, ఆడెపు సుధాకర్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు, వలస భాస్కర్ పూసల పద్మశాలి సంఘం అధ్యక్షులు, పెగడ కిషన్ పూసాల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి , వలస రాజమౌళి పెద్దపెల్లి జిల్లా పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు, పూసాల పద్మశాలి సంఘం సభ్యులు పెద్దపెల్లి పద్మశాలి సంఘము సభ్యులుదాదాపు 100 మంది కాంగ్రెస్ కండవా కప్పుకొని విజయరమణారావు ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి విజయ రమణారావు కండువాలు కప్పి స్వాగతం పలికారు.

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గురువారం రోజున పెద్దపల్లి పట్టణంలోని ఆర్కె గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పద్మశాలి సంఘం సభ్యులు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్ , వల్స నిలయ్య (బిఆర్ ఎస్ నాయకులు) తో పాటు పద్మశాలి సంఘం సభ్యులు 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాల్వశ్రీరాంపూర్ మండలం, మంగపేట, వెన్నంపల్లి గ్రామాలకు చెందిన BRS పార్టీ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మరియు సతీష్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** కేసిఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయండి మే 11 శుక్రవారం రోజున సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు సిరిసిల్ల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథులుగా నిర్వహించనున్న బస్సు యాత్రలో భాగంగా నేతన్న చౌక్ లో నిర్వహించనున్న రోడ్ షో కార్యక్రమంలో రైతులు, పవర్లూమ్ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, జిల్లా నాయకులు, బిఆర్ఎస్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

**ప్రజాపక్షం/ రామగిరి :** అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం ఆనాడు చెప్పిన ఆరు గ్యారెంటీ పథకాలనే మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం అమలుచేస్తామని చెప్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్, కమాన్‌పూర్ మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా గురువారం రామగిరి మండలం సుందిళ్ల, చందనాపూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి ఉపాధి కూలీలతో సమావేశమై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమలుకు సాధ్యం కాని పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్సోళ్లు చూస్తున్నారని, పాత పథకాలనే చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ అని, అబద్దాలతో అధికారంలోకి రావడం వాళ్లకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎంగా కేసీఆర్ ఏనాడు ప్రజలకు కష్టాలు రాకుండా పరిపాలన అందించారని, ప్రజాసంక్షేమం కోరుకున్నారే తప్ప ఏనాడు అదికారం కోసం ఆరాటపడలేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించి ఆశీర్వదించాలని,కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించి మాట తప్పిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుబందు అధ్యక్షుడు కుమార్ యాదవ్, నాయకులు కాపురవేన భాస్కర్, ఇబ్రహీం, పుల్లెల కిరణ్, గాజుల ప్రసాద్, దామెరా శ్రీనివాస్, గోపాల్ రావు, శ్రావణ్, సమ్మయ్య, బోగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్యే

### జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు

**ప్రజాపక్షం /ముత్తారం :** గత అసెంబ్లీ ఎన్నికల్లో మేనిఫెస్టో కమిటి చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆడబిడ్డలను మహాలక్ష్మి పథకం పేరుతో ప్రజలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు ఆరోపించారు. గురువారంపార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముత్తారం మండలంలోని మచ్చుపేట, లక్కారం గ్రామాల్లో ఉపాధి హమి కూలీలు గ్రామస్తులతో నిర్వయించినా సమవేశం లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఆడవాళ్లను మహాలక్ష్మి లా బావిస్తుంటామని, అలాంటి ఆడబిడ్డలను మహాలక్ష్మి పథకం ఆశ చూపించి కాంగ్రెస్ పార్టీ దొంగలు ఓట్లు దండుకున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తే ఆ పార్టీకే ఓట్లు వేయాలని పథకాలు అమలు చేయకుండా ఆ పార్టీని ఆదరించవద్దని అన్నారు. ప్రజలను నమ్మించి మాయమాటలతో అధికారంలోకి రావడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో విద్య అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకలా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఉంటారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపీపీ సుదాటి రవిందర్ రావు, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,సర్పంచ్ ల ఫోరం మాజీ మండల శాఖ అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సర్పంచ్ అగ్గిమల్లా సతీష్, తదితరులు పాల్గోన్నారు.



## భూకబ్జాదారుడుపై చర్యలు తీసుకోవాలి

### మాజీ సర్పంచ్ పులిపాక నగేష్

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ పులిపాక నగేష్ డిమాండ్ చేశారు. బుధవారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామ మాజీ సర్పంచ్ పులిపాక నగేష్ మాట్లాడారు. సీతంపేట గ్రామ పంచాయితీకి సంబంధించిన నదినాల భూమిని కొన్ని ఏళ్లు గా సీతంపేట గ్రామానికి చెందిన రాయమల్లు అనే వ్యక్తి అక్రమంగా సాగుచేస్తున్నాడని, దీనిపై తాను గతంలో ప్రశ్నించానని తెలిపారు. గ్రామానికి సంబంధించిన నర్సరీ పనులు ఆ స్థలంలో చేపట్టేందుకు అక్కడికి వెళ్లగా, రాయమల్లు గ్రామపంచాయతీ సిబ్బందిపై సైతం దుర్భాషలాడడని, తాను కూడా అక్కడకి వెళ్లి దీనిపై అడుగగా తనను కూడా నోటికి వచ్చిన బుతులు తిట్టడమే కాకుండా కులం పేరుతో దూషించాడని తెలిపారు. దీనిపై పోలీస్ స్టేషన్ లో తాను ఫిర్యాదు కూడా చేశనని మాజీ సర్పంచ్ తెలిపారు. జిల్లా సర్వే అధికారులు వచ్చి నక్ష ప్రకారం హద్దులు కూడా ఏర్పాటు చేశారని, అవేవి పట్టించుకోకుండా ప్రస్తుతం కూడా భూమిని ఆక్రమించుకొని సాగు చేస్తున్నాడని, దీనిపై గత మూడు రోజుల క్రితం గ్రామపంచాయతీ సిబ్బంది వెళ్లి ప్రశ్నించగా వారిపై కూడా దుర్భాషలాడాడని, దీనిపై తాము పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మాజీ సర్పంచ్ నగేష్ తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్ కి బుధవారం వినతిపత్రం అందించారు. ఇకనైనా ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ భూమిని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆధీనంలోకి తేవాలని కోరారు. లేకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయిస్తామని మాజీ సర్పంచ్ నగేష్ అన్నారు.



## వినోద్‌కుమార్‌ను గెలిపించండి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఉపాధిహామి కూలీలను ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ చీటిలక్ష్మణ్‌రావ్ ఓట్లను అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రచారం ఉధృతం చేశారు. కరీంనగర్ అభివృద్ధికి గతంలో చాల అభివృద్ధి కార్యక్రమాలు చేశారని మోసపూరిత మాటలు నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంట ఉన్నారు.

## పద్మశాలీలు ఐక్యంగా ఉండి రాజకీయంగా రాణించాలి

### తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామార్తపు మురళి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉండి రాజకీయాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కామార్తపు మురళి అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ కె గార్డెన్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి లా ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా అఖిలభారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం తో కలిసి హాజరయ్యారు, ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం నూతన అడాక్ కమిటీ ఎన్నుకున్నారు. 8 మంది కమిటీ సభ్యులతో కమిటీ నీ నియమించారు, చైర్మన్ గా వలస నీలయ్య, కమిటీ సభ్యులుగా బూర్ల లక్ష్మి నారాయణ, డివిఎస్ మూర్తి, బాలేంగిల హనుమయ్య, సిరిమల్ల జయ రాములు, పెగడ చందు, సబ్బని రాయమల్లు, హనుమ రాజమల్లు, బొద్దుల శ్రీనివాస్, మామిడాల రమేష్, తో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేపట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పద్మశాలీల అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీల ఐక్యతను కాపాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా ప్రతి జిల్లాలో ఒకే కమిటీని ఏర్పాటు చేసి ఒకే వేదికగా పద్మశాలీలను ఏకం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా లోని అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులతో పాటు పెద్ద సంఖ్యలో పద్మశాలీలు పాల్గొన్నారు.

## రేషన్ అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్



**ప్రజాపక్షం/మంథని:** ప్రజా పంపణీ ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేసే రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శా ఖ అధికారి ప్రేమ్‌కుమార్ స్పష్టం చేశారు. గురువారం మంథని మం డలంలోని పలు రేషన్ దుకాణాలను ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా మంథని పట్టణంలోని రేషన్‌షాప్ నంబర్ 21డిని తనిఖీ చేయగా 82.47క్వింటాళ్ల బియ్యం అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించామన్నారు. సదరు రేషన్ డీలర్ ప్రజల నుంచి బియ్యం సేకరించి బ్లాక్‌లో విక్రయించేందుకు పక్కగదిలో నిల్వ చేసినట్లు తేలిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016ప్రకారం సదరు రేషన్ డీలర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పేద ప్రజలకు చెందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టించేలా ఎవరు వ్యవహరించినా సహించేది లేదని, అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సంబందిత శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. కాగా గత నెలలో మూడు సార్లు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాలను మంథనిలో పట్టుకున్న విషయం తెలిసిందే.

## జోరందుకున్న పార్టీల ప్రచారం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** కాంగ్రెస్,బీజేపి,బీఆర్ఎస్ పలుపార్టీలు ప్రచారాన్ని ఉదృతం చేశారు.సమయం ఎక్కువ లేనందున రోజంతా తిరుగుతు తమతమ పార్టీలు ప్రచారాన్ని ఊపందుకున్నారు.కరపత్రం ద్వార తమ అభివృద్ధి,సంక్షేమం,ఇచ్చే హామిలు తప్పకుండా నెరవేర్చి చూపుతామని అంటున్నారు.కాని ఈసారి పార్లమెంట్ ఎన్నికలలో ఎవరిసత్తా చూపుతారో,ఎవరు పత్తా లేకుండా పోతారో అర్థం కావడం లేదని ప్రజానాడిని ఎవరు పట్టుకోలేరని ఓటర్లు ఎన్నికల పలితాలలో షూటర్‌గా మారుతామంటున్నారు.బ్యాలెట్ లో ఎవరికెన్ని ఓట్లు పడతాయో జూన్ నాలుగు తారిఖు వరకు వేచి చూడాల్సిందేనని ప్రజలు అంటున్నారు.అంచనాలు తారుమారు కావచ్చని తెలుపుతున్నారు.

## మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలి

### సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మహిళలను కోరారు.గురువారం జిల్లా మహిళా సాధికారిత కేంద్రం అధ్వర్యంలో కమాన్పూర్ మండలంలోని జూలపల్లి, కమాన్పూర్, నందులపల్లి గ్రామ పంచాయతీలల్లో ఐ.కె.పి.లో పని చేస్తున్న మహిళలకు, జూలపల్లి గ్రామంలోని ఉపాధి హామీ మహిళా కూలీలకు అలాగే నందులపల్లి గ్రామంలోని మహిళలకు స్వయం ఉపాధి పథకం ద్వారా పొందే లబ్ది గురుంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దయా అరుణ మాట్లాడుతూ, మే 13న అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలుపుతూ, ఓటు యొక్క ప్రాముఖ్యత, మహిళా హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారిత దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో, బేటి పడావో ముఖ్య ఉద్దేశం వివరిస్తూ బాల్య వివాహాలను అరికట్టాలని, పోక్సో చట్టం, పి.సి.పి.ఎన్.డి.టి, గృహహింస, పనిచేసే చోట లైంగిక వేధింపులు, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఉపాధి హామీ, ఐ.కె.పి.కూలీలకు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆర్.వెంకట రమణ, మారుతి, సీనియర్ మేట్ లక్ష్మ ణ్, ఉపాధి హామీ కూలీలు, గ్రామంలోని మహిళలు, వ్యవసాయ కూలీలు, ఐ.కె.పి. సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించండి

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో పెద్దపెల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందంటే కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు, సబ్స్టేషన్లు, రోడ్లు, ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలన్నీ కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని అందుకే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి నిరంతరం శ్రమిస్తున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు నాయకత్వాన్ని బలపరచాలని సతీష్ బాబు కోరారు.

## మంచినీటి కోసం ప్రజల ఇబ్బందులు

**ప్రజాపక్షం / జైపూర్ :** జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో మంచినీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజులుగా త్రీ ఫేస్ కరెంట్ సరఫరా లేకపోవడంతో ట్యాంకులోకి నీరు ఎక్కడం లేదు. దీంతో ట్యాంక్ లో నిల్వ ఉన్న కొద్దిపాటి నీళ్ళ కోసం గ్రామ పంచాయతీ నల్లా వద్ద గ్రామస్తులు బారులు తీరుతున్నారు. అధికారులు స్పందించి మిట్టపల్లి గ్రామనికి 3ఫేస్ కరెంట్ ఇవ్వాలని, వేసవి కాలంలో తాగు నీటి సమస్య ఏర్పడకుండా చూడాలని గ్రామస్తులు కోరారు.



## కామ్రేడ్ సామల మల్లేశం మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** కామ్రేడ్ సామల మల్లేశం మరణము కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు 40 సంవత్సరాలు కేవలం ఈ సమాజ మార్పు కోసం దోపిడీ లేని సమాజం కోసం పోరాటాలని నిర్ణయించుకొని మార్క్సిజన్ లేని ఆలోచనతోటి 40 సంవత్సరాలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలర్పించడం అంటేనే కఠోరమైన కమ్యూనిజం సిద్ధాంతాన్ని అనువున జీర్ణించుకోవడమే యవ్వనాన్ని పీడిత ప్రజల కోసం కరిగించి వృద్ధాప్యం సైతం ప్రజల మీద ఆధారపడి బతకాలని నిర్ణయించుకున్న కమ్యూనిస్టు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పాలకవర్గాలు అవినీతిపైన అనేక ఉద్యమాలు చేసినటువంటి చరిత్ర సామల మల్లేశం, బీవై నగర్ ఏర్పాట్లు అనేకమంది కమ్యూనిస్టు నాయకులతో పాటు కామ్రేడ్ రాముల మల్లేశం, పాత్ర మరువలేనిది కమ్యూనిస్టు పార్టీ 25 సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే గెలిపించడంలో కమిటీ సామల మల్లేశం, అనుభవచనీయమైన కృషి ఉన్నది రైతాం రైతాంగ కార్మిక రంగాలలో అలుపెరుగని పోరాటం ముఖ్యంగా పవర్లూమ్ బీడీ కార్మిక సంఘాలలో కరువు భత్యం కోసం పోరాటం చేసిన చరిత్ర సామల మల్లేశం బీడీ పరిశ్రమ ఔన్నత్యం కోసం లక్షలాదిమంది బీడీ పరిషత్ మీద ఆధారపడి బతుకుతున్న బీడీ కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ కావాలని కేంద్ర మంత్రులను రాష్ట్ర మంత్రులను కాలుకు బట్ట కట్టుకొని తిరిగిన చరిత్రకారుడు సామల మల్లేశం ప్రజలకు ఒక ఆఫీసు ఉండాలని తపనపడి అప్పటి ఎమ్మెల్యే చెన్నమనేని నాగేశ్వరరావు తోటి పోటీపడి మరి ఆఫీసు నిర్మాణంలో అందరి సహాయ సహకారాలు తీసుకొని కార్మిక భవన్ సుభాష్ నగర్ లో గల ప్రజల ఆఫీస్ అయిన పవర్లూమ్ కార్మికుల కోసం బీడీ కార్మికుల కోసం ఆఫీస్ అవసరమని ఆనాడే ఆలోచనకు తగ్గట్టుగా ఆఫీసు నిర్మాణం చేశారు కమిటీ సామల మల్లేశం . కొమురయ్య ఇద్దరు కూడా జంట పావురాల వలె ఎంతో మంది అమరుల స్ఫూర్తితో గట్టిగా నిలబడ్డారు స్వాముల మల్లేశం శ్రీనివాస్ కె.వి శ్రీనివాసరెడ్డి నిన్నటి సామల మల్లేశం వరకు ఆయన సహచర వర్గం అంతా కూడా పేదల కోసం అంకితమైనటువంటి కమ్యూనిస్టు యోధులను స్మరించుకోవడానికి ఈ సభను సంతాప సభను ఏర్పాటు చేయడం జరిగింది.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** గురువారం రోజున మానాల గ్రామ ప్రజలకు, యువకుల జిల్లా ఎస్ పి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్, నర్మల్ పోలింగ్ కేంద్రాలు, మానాల చెక్ పోస్ట్ తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్ పి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తమయెక్క ఓటు ప్రశాంత వాతవరంలో వినియెగించుకోవాలని, ఎన్నికల సందర్భంగా ప్రజలు యువకుల రెచ్చగొట్టే మాటలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో పోలీస్ వేరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా నిర్ణిత సమయం కన్నా ముందే పోలింగ్ కేంద్రాలు చేరుకొని ఓటు వినియెగించుకొని సహకరించాలని సూచించారు. అనంతరం రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ ,నర్మల్ పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసి సీసీ కెమెరాల ఏర్పాటు,ఎన్నికల సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు, అవసరమైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకునేల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిదన్నారు. మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్సు టీం ఆధ్వర్యంలో గల చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు, ఎట్టి పరిస్థితుల్లో ఏ వాహనాన్ని విడిచిపెట్టకుండా ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అక్రమ మద్యం, నగదు, ప్రజలను ప్రలోబపరిచే వస్తువుల రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ప్రజలకు విజ్ఞప్తి ప్రయాణ సమయంలో యాబై వేళా కంటే ఎక్కువ నగదు వెంట తీసుకపోవద్దు అని, ఒకవేళ తీసుక వెళ్తే వాటికి సబందించిన పత్రాలు వెంట వుండాలని అన్నారు. సిఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అశోక్ సిబ్బంది ఉన్నారు.

## రాజ్యాంగ రక్షణ బిఎస్పితోనే సాధ్యం

### నియోజకవర్గ అధ్యక్షుడు గసికంటి అరుణ్



**ప్రజాపక్షం/చందుర్తి :** భారత రాజ్యాంగం రక్షణ బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యమౌతుందని వేములవాడ నియోజకవర్గ బిఎస్పి అధ్యక్షుడు గసికంటి అరుణ్ అన్నారు. గురువారం మండలంలోని లింగంపేట గ్రామంలో బీఎస్పీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్ గత ఐదు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు గెలిపించుకునే వారని, గెలుస్తానని నమ్మకం లేకే దేశ ప్రధాని నరేంద్ర మోడీని ప్రచారానికి తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలు అరాచక పాలన సాగించిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు పక్కన పెట్టారని అన్నారు. ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. బిఎస్పి అభ్యర్థి, విద్యావంతుడు మరేపల్లి మొగిలయ్య ను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు దర్శనం గంగాధర్, దయ్యాల ఉదయ్, ఎనగందుల సతీష్, కాదాసు అనిల్, లింగాల రవి పాల్గొన్నారు.

## అర్హులైన యువతకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగల్లో అవకాశాలు కల్పించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లాలో 70శాతం నిరుద్యోగులు బిసి కుటుంబాలకు చెందిన వారే ఉన్నారని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘము అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ అన్నారు.గురువారం బిసి సంక్షేమ సంఘయు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో 50 శాతం నిజమైన అర్హులైన బిసి నిరుద్యోగులకె ఇవ్వాలని అన్నారు .మరోవైపు ఉద్యోగాల పేరట నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇపిస్తాం అని డబ్బులు దోచుకున్న వారిపై పిడి యాక్టు కేసులు నమోదు చెయ్యాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘము కో.కన్వీనర్లు కత్రోజ్, అశోక్ చారి, సిరి కొండ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మద్దతుగా సిపిఐ నాయకుల ప్రచారం



**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ కడారి రాములు ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. దేశంలో కుల మతాల పేరిట చిచ్చు పెడుతున్న బిజెపికి తగిన బుద్ది చెప్పాలని బిజెపి దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్నాడని రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే దేశ యువత ఆలోచించి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు, పండుగ పోచయ్య, పండుగ చంద్రయ్య, ఆకుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కుటుంబాన్ని ఆదుకోండి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** రాజన్న సిరిసిల్లా గంబీరావ్‌పేట మండలం గోరింటాల గ్రామానికి చెందిన అంగన్వాడి లావణ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారిరాములు కోరారు.గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.నిత్యవసర సరుకులు అందించారు.అంగన్వాడి లావణ్య భర్త గత కొంతకాలంగా పక్షవాతంతో భాదపడుతున్నారని అన్నారు.వైద్యం ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న ఆమెకు సహాయం అందించి మానవతావాదులు ఎవరైన సహాయం చేయాలని పేర్కొన్నారు.అంగన్వాడి ఆయాగా పనిచేస్తున్న ఆమెకు గత కొన్ని నెలలుగా వేతనం రావడం లేదని ఆవేదన చెందుతుంది.ప్రభుత్వం తరపున అంతేకాకుండా సహాయం అందిస్తే ఆకుటుంబాన్ని ఆదుకునే వారమవుతామన్నారు.కార్యక్రమంలో కడారిరాములు,అజ్జు,వేణు,అంజనేయులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కెటిఆర్‌కి వ్యతిరేకంగా హనుమాన్ దీక్షకులు నిరసన



**ప్రజాపక్షం/బైంసా :** పట్టణంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి వచ్చిన కేటిఆర్ కి వ్యతిరేకంగా హనుమాన్ దీక్షకులు నిరాశన,ఆందోళన చేపట్టారు.శ్రీరామచంద్రుడు అన్నం పెడుతడా అన్న వ్యాఖ్యలకు నిరసనగా టిఆర్ఎస్ కార్నర్ మీటింగ్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు.హిందువులను అవమానపరిచే విధంగా వివరించిన కేటీఆర్ ఇంటర్నే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.వెంటనే శ్రీరాముని పై చేసిన వాక్యాలు వెనుక తీసుకోవాలని లేదంటే ఆందోళన మరింత వదులుతాం చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.దీంతో టిఆర్ఎస్ కార్యకర్తలు మధ్య తోపులాట మొదలైంది.ఉద్రిక్తతపరిస్థితి ఏర్పడడంతో పోలీసులు చేరుకొని చెరగొట్టారు.

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్ వద్ద హనుమాన్ దీక్ష పరుల నిరసన గత కొన్ని రోజుల క్రితం జై శ్రీరామ్ అనే పదం అన్నం పెడుతుందా అని అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంర్ల మరి కొద్ది సేపట్లో రోడ్ షోలో పాల్గొననున్న సందర్భంగా హనుమాన్ దీక్షపరులు నిరసనహనుమాన్ దీక్ష పరులను నచ్చచెప్పిన పోలీస్‌లు.



# వెంటవెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో వెంట వెంటనే ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్, చెర్లబూత్కూర్, చామనపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యాన్ని తరలించేందుకు లారీలు, ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వరి ధాన్యంలో తాలు తప్ప రాకుండా రైతులు క్లీన్ చేయాలని, నాణ్యమైన ధాన్యం తీసుకువస్తే మంచి మద్దతు ధర వస్తుందని తెలిపారు. ధాన్యం అమ్మిన రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి సత్వరమే డబ్బులు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డబ్బుల చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు. ఆయా కేంద్రాల నిర్వాహకులు తరుగు పేరిట ధాన్యంలో ఎలాంటి కోత విధించొద్దని, రైతులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ఎల్లప్పుడు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 341 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1,61,890 మెట్రిక్ టన్నుల మేరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ఇంకా దాదాపు 60 నుంచి 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. వారం రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఇంచార్జి డిసిఎస్‌వో సురేష్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ రజనీకాంత్, జిల్లా సహకార అధికారి రామానుజ చార్య, కరీంనగర్ పిఏసిఎస్ కార్యదర్శి రమేష్ తదితరులున్నారు.

# అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు.గురువారంసాయంత్రంకరీంనగర్ కలెక్టరేట్‌లో చొప్పదండి నియోజకవర్గ సెక్టార్ ఆఫీసర్లు, ఈవీఎంలు డిస్ట్రిబ్యూషన్ చేసే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. సెక్టార్ అధికారులు పోలింగ్ రోజున అన్ని ఏర్పాట్లు సరిగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. మే 13న ఆరు గంటలకే సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించాలని, ఏమైనా ఈవీఎంలు సక్రమంగా పనిచేయకపోతే వెంటనే మార్చాలని తెలిపారు. చెక్ లిస్టు ప్రకారం సిబ్బంది, ఈవీఎంలు, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని సూచించారు. అన్ని సక్రమంగా అందించాలని, పోలింగ్ సజావుగా సాగేలా అందరూ సహకరించాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్స్, తగిన మెటీరియల్ అంతా సక్రమంగా అందజేయాలని చెప్పారు. ఎండల నేపథ్యంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సిబ్బందికి తగిన ఆదేశాలిచ్చారు. చొప్పదండి, రామడుగు తహసీల్దార్లు నరేందర్, భాస్కర్ తదితరులున్నారు.

## పెద్దపల్లి ఎంపిగా గడ్డం వంశీ విజయం కోసం..

ప్రజాపక్షం/పెగడపల్లిః పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపిగా గెలిచిన తర్వాత పెద్దపల్లి పార్లమెంటు పరిధిని అభివృద్ధి చేసి చూపిస్తాడని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికెపెల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అడ్లూరి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, మాజీ సర్పంచులు తాటిపర్తి శోభారాణి, తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణహరి, ఏఎంసి మాజీ చైర్మన్ ఒరుగుల శ్రీనివాస్, నాయకులు కడారి తిరుపతి, చెట్ల కిషన్, సుధీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాశీకి వేల కోట్లు.. వేములవాడ రాజన్నకు గుండు సున్నా..

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః దేవుని పేరుతో రాజకీయం చేయడానికి బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ప్రధాని నరేంద్ర మోదీని వేములవాడకు తీసుకువచ్చారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. కాశీ అభివృద్ధికి వేల కోట్లు ఇచ్చి వేములవాడ రాజన్న దేవాలయానికి గుండు సున్నా ఇవ్వడమేనా? బిజెపి అభివృద్ధి అని దుయ్యబట్టారు. కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వేములవాడలో జరిగిన బిజెపి బహిరంగ సభలో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీ, నేతలపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బండి సంజయ్ నిర్వహించిన ఏ సభల్లోనూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని చెప్పలేదని, రాముని పేరు, మోదీ జపం చేస్తూ ప్రచారం చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందే బండి సంజయ్ గెలవబోతున్నారని నరేంద్ర మోదీ జ్యోతిష్యం చెబుతున్నారన్నారు. ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి గురించి, కొండగట్టు ఆంజనేయ స్వామి గురించి మాట్లాడే ముందు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న దేవాలయాలకు ఎన్ని నిధులు తీసుకువచ్చారో బండి సంజయ్ స్పష్టం చేయాలన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఏ దేవాలయం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద ఎంపిక చేయలేదన్నారు. మంత్రి పొన్నం ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు సీటు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే బండి సంజయ్ ప్రధాని మోదీ సభ ఏర్పాటు చేశారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం ఉన్న కాంగ్రెస్ పార్టీనే ప్రజలు విశ్వసించారన్నారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించారని, అదే నమ్మకంతో రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందనున్నారని తెలిపారు. ఒక్క రూపాయి నిధులు తేలేని బండి సంజయ్, నరేంద్రమోదీకి వేములవాడలో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. ప్రతి ఇంటిపై శ్రీరాముని పేరు చిత్రీకరించడం కాదని, ఆ ఇంటికి ఈ దేశ పౌరులకు ఏమి మేలు చేశారో చెప్పాలన్నారు. చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేకనే రాముని పేరుతో రాజకీయం చేస్తున్నారన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌లకు అవకాశమిచ్చారని, ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలరాజేందర్‌రావుకుఅవకాశంఇవ్వాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మడుపు మోహన్, మల్యాల సుజిత్ కుమార్, పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాయిరి దేవన్న, వంగల విద్యాసాగర్, వరహాల చారి, రామిడి రాజిరెడ్డి, ఎల్లమ్మల కృష్ణ, పోతుగంటి శ్రీను, గంగుల దిలీప్ గోపాల్‌రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, నేరెళ్ల వెంకన్న గౌడ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్ ఉన్నారు.

# వినోద్‌కుమార్‌ను గెలిపించండి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వైస్ ఎంపిపి భూక్యా తిరుపతి నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం రాజీవ్ గృహకల్పలో ప్రచారం నిర్వహించారు. 2014లో గెలిచిన వినోద్ కుమార్ అనేక సంక్షేమ పథకాలతో పాటు కరీంనగర్ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేశారని, తాను చేసిన ఐదేళ్ల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేశారన్నారు. అధికారంలో ఉన్న బిజెపి కరీంనగర్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోయిందన్నారు.

# మామకు మద్దతుగా కోడలి ప్రచారం

ప్రజాపక్షం/చిగురుమామిడిః కరీంనగర్ బిఆర్‌ఎస్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా ఆయన కోడలు డాక్టర్ హర్షిని, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్యతో కలిసి నవాబుపేట, ముదిమాణిక్యం గ్రామంలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఆరు గ్యారంటీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. నిజాయితీగా నిబద్ధతతో పనిచేసే వ్యక్తిని ఎన్నుకోవాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. బోయినపల్లి వినోద్ కుమార్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం చిగురుమామిడిలో శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డితో కలిసి డాక్టర్ హర్షిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపిటిసి మంకు స్వప్న శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని రమేష్, పిల్లి వేణు, మాజీ సర్పంచ్ జక్కుల రవి, నాయకులు హనుమాన్ల సత్యనారాయణ, నారాయణరెడ్డి, ఆడెపు మల్లయ్య, మ్యాకల మల్లేశం, మహమ్మద్ షరీఫ్, జక్కుల బాబు, బోయిని మనోజ్ కుమార్, బోయిని సది, రమేష్ చారి తదితరులున్నారు.

# హస్తం గూటికి బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా పద్మశాలి సంఘాల నేత పివి రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంక్షేమానికి, ఇండ్లస్థలాలకు 20 ఎకరాలు, కమ్యూనిటీ హాలుకు, జూనియర్ న్యాయవాదుల స్టైఫండ్‌కు, హెల్త్‌కార్డులు 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిన సందర్భంగా న్యాయవాదుల సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ రాచకొండ ప్రభాకర్, పంజాల కుమార్, శ్రీధర్, దినేష్ తదితరులున్నారు.

# కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ గెలుపు తథ్యం

ప్రజాపక్షం/చిగురుమామిడిః కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని, కేంద్ర మంత్రి కావడం ఖాయమని చిగురుమామిడి మండల బిజెపి ఎన్నికల ఇంచార్జి అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సీతారాంపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎండలో పనిచేస్తున్న కూలీలకు బూత్ అధ్యక్షుడు శ్యామకూర చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంచిపెట్టారు. అనంతరం కూలీలతో మాట్లాడి దేశంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఆవశ్యకతను నొక్కి చెప్పి కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని, ఎంపిగా బండి సంజయ్‌ను గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ పథకాల లబ్ధిదారులను ప్రత్యేకంగా కలిసి మరోమారు బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గునుకుల మధుసూదన్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, గజా శ్యామ్ సుందర్, ఆడెపు సాగర్, నారాయణ పురం హరి, గోలి శివ, హస్నాండ్ల అరవింద్‌రెడ్డి తదితరులున్నారు.

# అభివృద్ధి చేసే వినోద్‌కే పట్టం కట్టాలి

ప్రజాపక్షం/గంగాధరః పార్లమెంటు ఎన్నికలలో భాగంగా గంగాధర మండలం ఆచంపల్లి గ్రామంలో చొప్పదండి బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఉపాధి హామీ కూలీలతో పనిచేసి బిజెపి కాంగ్రెస్ అబద్ధపు హామీలను ఎండగట్టారు. కెసిఆర్, వినోద్ కుమార్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బోయినపల్లి వినోద్ కుమార్ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాసారం, గట్టుభూత్కూర్ తాజా మాజీ సర్పంచ్ వేముల దామోదర్, విజేందర్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు గంగాధర్, మధుసూదన్, సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం తదితరులున్నారు.

# ప్రధానిని కలిసిన వెంకటరెడ్డి



ప్రజాపక్షం/శంకరపట్నంః జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన మాడ వెంకటరెడ్డి రెండు దశాబ్దాలకు పైగా పార్టీలో సామాన్య కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదిగి బిజెపి పార్టీ అధ్యక్షునిగా, జిల్లా అధికార ప్రతినిధిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవులు చేపట్టి అధికార ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సమస్యల సాధన కోసం పోరాటాలు నిర్వహించారు. ప్రస్తుతం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ కరీంనగర్ పర్యటనలోనూ మాడ వెంకటరెడ్డి కలిశారు. వేములవాడ దైవ దర్శనానికి వచ్చిన ప్రధానిని కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మోదీని రెండు సార్లు కలవడం అదృష్టంగా భావించారు. బిజెపిలో అరుదైన అవకాశం కల్పించినందుకు కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కు, బిజెపి జిల్లా అధ్యక్షుడికి వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

## మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



**ప్రజాపక్షం /ముత్తారం :** మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను తమ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని అన్నారు. సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని, అలాగేకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర,ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగాలు కలిపించడం జరుగుతుంది అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజీద్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీత మట్టిని రైతులు వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను , గ్రామంలో జరుగుతున్న చెరువు పూడిక తీత పనులను ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ చెరువులలో పూడిక తీయగా వచ్చిన నల్లమట్టిని చేలలో పోసుకుంటే భూమిలో సారం పెరుగుతుందని, తద్వారా పంట దిగుబడులు 30 శాతం పెరుగుతాయని తెలిపారు. రైతులు తమ స్వంత ఖర్చులతో ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకుని ఉపాధి కూలీల ద్వారా ఉచితంగా మట్టిని నింపడం జరుగుతుందని తెలిపారు. చెరువు మట్టి అవసరం ఉన్న రైతులు గ్రామ పంచాయతీ కార్యదర్శని సంప్రదించాలన్నారు. ఉన్న ఊరులోనే కూలీలకు చేతినిండా పని దొరుకుతుందని తెలిపారు. మండలంలో మొత్తం 66 చెరువులుండగా ఇప్పటికే బతికెపల్లి, ల్యాగలమర్రి, లింగాపూర్ గ్రామాల్లో పూడిక తీత పనులు జరుగుతున్నాయని, మిగతా గ్రామాల్లో చెరువు నల్ల మట్టిని తీయడానికి అనువైన చెరువు ప్రతిపాదనలు తీసుకుని పూడిక తీత మంజూరీ తీసుకుని పనులు మొదలు పెడతామన్నారు. పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, గ్రామ క్షేత్ర సహాయకులు ముంజ మహేశ్వరి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సిపిఐ ప్రచారం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** కరీంనగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం సిపిఐ మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య జమ్మికుంటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. జమ్మికుంట పట్టణంలోని పలువార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. టిఆర్ఎస్, బిజెపిలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ఆ రెండు పార్టీలు ముందుకు వస్తున్నారని, వారి మాయమాటలు నమ్మకుండా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు.

## స్వంతగూటికి చేరుకున్న చొప్పదండి యువకులు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గంలోని గంగాధరమండలకేంద్రంలోజరిగిన బూత్ ఏజెంట్ సమ్మేళం సభకు ముఖ్య అతిధిగా బిజెపిజాతీయప్రధానకార్యదర్శి,పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ సమక్షంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని విడిచి బిఆర్ఎస్‌లో చేరిన50మంది స్వంత గూటికి చేరుకున్నారు. తాదూరి శివకృష్ణ, అనుమాండ్ల కోటేష్, పెద్దిసంపత్, పొన్నాల అంజయ్, ఎముండ్ల రాకేష్, అనిల్, రాజేందర్, మహేష్, శ్రీకాంత్, రాజు తదితరులున్నారు. జల్లి కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,పట్టణప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్ కుమార్,గుండేటిశివశంకర్, జిట్ట కుమార్, గుర్రం సమరసింహారెడ్డి, సుధాకర్, చల్లా అనూష్, కళ్యాణ్, రంజిత్ ఉన్నారు.

# బండి సంజయ్ ఓటమి ఖాయం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** గత పదేళ్లుగా అరచేతిలో వైకుంఠం చూపిస్తూ పేద ప్రజల జీవితాన్ని భారం చేసిన నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వర్ణ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గ్రామస్థాయి క్యాంపెయిన్‌లో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో సిపిఎం బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని ప్రచార క్యాంపు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చిన వెంటనే జన్‌ధన్ ఖాతాల ద్వారా దనాధన్ ప్రతి ఒక్కరికీ రూ.15 లక్షలు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఒక్క రూపాయి సైతం ఇవ్వలేదన్నారు. పదేళ్లలో లక్షా మూడు వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. 13 నెలల రైతు పోరాటంలో 770 మంది రైతులను బిజెపి ప్రభుత్వం బలితీసుకుందన్నారు. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల ఊసే లేదన్నారు. పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను అమాంతంగా పెంచిందన్నారు. మహిళలకు దేశంలో రక్షణ లేకుండా పోయిందనడానికి మణిపూర్‌లో జరిగిన సంఘటన ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా, అనేక మంది మేధావులను జైల్లో పెట్టారన్నారు. లక్షల కోట్ల రూపాయలు అంబానీ, ఆదానీ లాంటి కార్పోరేట్లకు దోచిపెట్టారన్నారు. అందుకే బిజెపిని ఓడించి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరు వాసుదేవరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుందరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, సిపిఎం జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు చెల్పూరి రాము, బాసిర సంపత్‌రావు, వడ్లూరి కిషోర్, వెంకన్న, రావుల ఎల్లయ్య, రాజేందర్, మొగులయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ చేయండి.. కథలను వినండి



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి :** ఫోన్ కొట్టి ఆడియో కథలను వినవచ్చని, కథల పుస్తకాలను చదవడం ద్వారా పిల్లల్లో జ్ఞానాన్ని, ఆలోచన శక్తిని పెంపొందించుకోవచ్చని మండల విద్యాధికారి వెంకటేశ్వర స్వామి అన్నారు. గురువారం రెబ్బన మండలంలోని జక్కులపల్లి ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 040 452 09722 వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి రోజు ఒక కొత్త కథను వినవచ్చు అని, అలాగే (literacy cloud website) ద్వారా పిల్లలు తమకు నచ్చిన భాషలో కథలన్ని ఎప్పుడైనా, ఎక్కడైనా చదువుకొనే సౌకర్యం ఉందన్నారు. కథల పుస్తకాలు చదవడము ద్వారా వచ్చే లాభాలను పిల్లల కు వివరిస్తూ ఆలోచన శక్తి, ఊహ, రచన ఆసక్తి పెరుగుతుందని, కొత్త కొత్త పదాలు నేర్చుకొనే అవకాశం ఉందని, కథలు వింటూ, చదువుతూ వేసవి సెలవులని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పిల్లలతో పాటు వారి తల్లి దండ్రులు కూడ టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి కథలు వినవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి యం.రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, కిష్టపూర్ ప్రధానోపాధ్యాయులు యం.రవి, తల్లితండ్రులు, పిల్లలు, రూమ్ టూ రీడ్ సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండంలోని మడిపల్లి, కోరపల్లి, విలాసాగర్, వావిలాల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సెంటిమెంటుతో ప్రజలు ఓట్లు వేశారని, ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో అలాంటి తప్పు చేయవద్దని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు. కలిసికట్టుగా ఉండి వెలిచాల రాజేందర్‌ను గెలిపించాలన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మోర భద్రేశం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియోజకవర్గంలోని రామడుగు మండలంలోని గోపాల్‌రావుపే గ్రామానికి చెందిన మోర భద్రేశం నియాకమయ్యారు. కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పత్తి మధు బాబు ఉత్తర్వులు జారీ చేయగా గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సంధర్బంగా భద్రేశం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

## గడ్డివానిపల్లిలో కాంగ్రెస్ ప్రచారం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డి శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రతి గడప గడప ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇచ్చిన హామీలు అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గొర్ల సునీల్, చింతల అయిలయ్య, చెవుల నవీన్, గడ్డి అయిలయ్య, గోపాల్ తదితరులున్నారు.

# ‘ఒక్క అవకాశం ఇచ్చి వంశీని గెలిపిద్దాం’




**ప్రజాపక్షం / ధర్మపురి :** సుదీర్ఘ రాజకీయ అనుభవ నేపథ్యం ఉండి, పారిశ్రామిక వేత్తగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించి, విజన్ ఉన్న నాయకులు గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి పార్లమెంట్ నుండి ఎంపిగా భారీ మెజార్టీతో గెలిపిద్దామని, తద్వారా పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా విప్ అడ్లూరి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డా. వివేక్, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో గురువారం మండలంలోని రాయపట్నం నుండి ధర్మపురి పట్టణం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పటేల్ గార్డెన్స్‌లో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో పెద్దపల్లిలో, ఇటు ధర్మపురి నియోజకవర్గంలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. ప్రధాని మోదీ హాయాంలో పెట్రోల్, గ్యాస్, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. బిజెపి కేవలం రాముడి పేరుతో ఓటు అడిగే పరిస్థితి ఉందని, ఇక వారిని సాగనంపే సమయం వచ్చిందన్నారు. వంశీని గెలిపించాలని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. మండలాల పార్టీ అధ్యక్షులు ఎస్. దినేష్(ధర్మపురి), శైలేందర్ రెడ్డి(వెల్గటూర్), సుభాష్(బుగ్గారం), నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్, జక్కు రవీందర్, సింహరాజు ప్రసాద్, రాందేని మొగిలి, జె. సుముఖ్, ఎస్. గణేష్, రఫియొద్దిన్ పాల్గొన్నారు.